సిద్దిపేట సంగారెడ్డి మెదక్
శనివారం 28-3-2026 పేజీలు : 8



# కమనీయం రాములోరి కళ్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తులు
- ఘనంగా ఆలయ 33 వ వార్షికోత్సవం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి- హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 27ః
మండల కేంద్రమైన కౌడిపల్లిలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయ రామాలయంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది స్థానిక సర్పంచ్ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మాజీఎమ్మెల్యే ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల మదన్ రెడ్డి సతీమణి సుజాతమ్మ ఆలయ పూజారి ఫణీంద్ర శర్మ పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ ,సుమన్ శర్మ ,రాముల వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిపించారు. గ్రామ హనుమాన్ మందిరం నుండి స్వామివారిని కేరళ వాయిద్యాలతో టపాకాయలు కాలుస్తూ భారీగా భక్తులతో భజన కీర్తనలు ఆలపిస్తూ ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రామాలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణం జరిపారు .

లోపలి పేజీలో..



# "ఫోన్" పే చర్చ..

- బడ్జెట్ సమావేశంలో రచ్చ...
- చైర్ పర్సన్ టార్గెట్ గా కౌన్సిలర్ల నిలదీత
- కాంగ్రెస్ పాలకవర్గంలో బయటపడ్డ లుకలుకలు
- వయోభారం తన సమస్య అన్న చైర్పర్సన్

5 లో..







ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట బల్దియాలో బడ్జెట్ సమావేశం మొత్తం సెల్ ఫోన్ చుట్టూ జరగడం సదాశివపేట రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన కౌన్సిలర్ సొంత పార్టీ చైర్పర్సన్ సెల్ ఫోన్

# వదంతులు నమ్మొద్దు..

గ్యాస్ ఇంధనం సరఫరా పై మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ భరోసా

2 లో..



# కన్నుల పండుగ కళ్యాణరాముల కళ్యాణం

**- పోటెత్తిన భక్తజనం రాములవారికి సీతమ్మకు తలంబ్రాలు బహుకరణ**

**- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు కళ్యాణ దర్శనం- భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ**

**- రాముల వారి శోభాయాత్ర అశ్వాల రథంపై ఊరేగింపు**



రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 27 : అత్యంత వైభవంగా కన్నుల పండుగ పాండవుల చెరువు కళ్యాణ రాముని కళ్యాణం అద్భుతంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తుల సందడిలో పురోహితుల వేద పండితుల వేదమంత్రాల గోషతో రెండు గంటలపాటు స్వామివారి వివాహ మహోత్సవం జరిగింది ఉదయం నుండి స్వామివారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు దర్శనం చేసుకుని కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఎంతో సుమధుర భావాలతో పురోహితులు వేదమంత్రాలను చదువుతూ ప్రేక్షకులకు అర్థాలను వివరిస్తూ కళ్యాణ వైభవ బాషణ నిర్వహించారు. హోమం నిర్వహించి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి ముత్యాల తలంబ్రాలు బంగారు పుస్తెలు అందజేశారు. రామాయంపేట పట్టణ వాస్తవ్యుడు మెదక్ రాములు కుమారుడు వేణు చారి రామరాజు రామాయంపేట మున్సిపల్ చైర్మన్ బెజవాడ లావణ్య నాగరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డితదితరులు కానుకలను అందించారు . భక్తుల సమక్షంలో సహజ సిద్ధంగా జరిగే పెళ్లి తంతు అంతా కూడా నిర్వహిస్తూ శ్రీరాముల సీతమ్మ వారి గోత్రాలతో పాటు వారి పూర్వీకుల పేర్లను కూడా భక్తులకు తెలియజేశారు. ఎంతో సందడిలో గోవింద నామ స్మరణతో రాముల వారి సీతమ్మపెళ్లి జరిగింది. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత రావు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని కానుకలు అందజేశారు సాయంత్రం స్వామివారి శోభయాత్ర కన్నుల పండుగగా జరిగింది. గుర్రాలను జోడించిన రథంపై ఉత్సవ శ్రీరామ సీత సమేత స్వామి వారు రామాయంపేట పట్టణంలోని వాడవాడల దర్శనమిచ్చారు.

# వదంతులు నమ్మొద్దు...

## గ్యాస్ ఇంధనం సరఫరా పై మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ భరోసా

**వాస్తవాలను గ్రహిద్దాం, ఆందోళనను వీడుదాం -అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు**

**అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి-మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు**

**విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83 మంది మీద క్రిమినల్ కేసులు కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 27 : మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏల్ పిజి గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 ఏల్ పిజి గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరిక ట్టేందకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు.. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు.. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు.వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృధానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

## శివ్వంపేటలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**-- భక్తులకు విస్తృత ఏర్పాట్లు**




**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 27:** శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన పురాతన దేవాలయం అయిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో అభిజిత్ లగ్నంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని వేద పండితులు పురుషోత్తమ శర్మ, వామన శర్మ,రాఘవేంద్ర శర్మ,శ్యామ్ సుందర్ శర్మలు మరియు దేవాలయ పూజారి చందు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,వారి సహధర్మచారిణి పద్మ దంపతులు ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తుల కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గం,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం,కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు చలువ పందిరి,మంచినీటి సదుపాయం,తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,గ్రామ నాయకులు ముదగల లక్ష్మీ నరసయ్య, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## సీతారామగిరిలో సీతారాముల కళ్యాణ వైభవం





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సీతారాంపూర్(శ్రీరామగిరి)లో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించబడింది. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన భక్తుల 'జై శ్రీరామ్' నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ పవిత్ర మహోత్సవానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి వేర్వేరు సమయాల్లో హాజరయ్యారు. ఆలయ కమిటీ వీరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, కళ్యాణ క్రతువులో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం జరిగిన సీతారాముల వివాహ వేడుకలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనిషికి మానసిక వికాసాన్ని, ప్రశాంతతను ప్రసాదిస్తాయని అన్నారు. **ఉత్సవాల్లో భాగంగా:** నేడు ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, రేపు చండీ మహాయాగం, పూర్ణాహుతి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాల ముగుస్తాయని ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు.

# కమనీయం రాములోరి కళ్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తులు- ఘనంగా ఆలయ 33 వ వార్షికోత్సవం
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి- హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి,
= డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్
- బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్డాస్ మల్లేష్ గౌడ్







**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 27:**

మండల కేంద్రమైన కౌడిపల్లిలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయ రామాలయంలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది స్థానిక సర్పంచ్ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మాజీఎమ్మెల్యే ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల మదన్ రెడ్డి సతీమణి సుజాతమ్మ ఆలయ పూజారి ఫణీంద్ర శర్మ పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర శర్మ ,సుమన్ శర్మ ,రాముల వారి కళ్యాణం నేత్రపర్వంగా జరిపించారు. గ్రామ హనుమాన్ మందిరం నుండి స్వామివారిని కేరళ వాయిద్యాలతో టపాకాయలు కాలుస్తూ భారీగా భక్తులతో భజన కీర్తనలు ఆలపిస్తూ ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రామాలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణం జరిపారు . ఉదయం ఆలయం లో సీతారామచంద్రస్వామి లకు పంచామృత అభిషేకం, గంద పుష్పాలంకరణ, గణపతి పూజ, పుణ్య వాచనం మంటప ఆరాధన, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట ఎదుర్కొల్లు, ధ్వజారోహణం నిర్వహించి కళ్యాణం చేశారు. ఈ కళ్యాణం తిలకించేందుకు నర్సాపూర్ ప్రాంతం నుండి వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు స్వామివారికి .మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సుజాతమ్మ దంపతులు, గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ కావ్య దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాములోరి కల్యాణంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ ,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్శ్రీరామనవమి పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు వెల్మ కన్నా బాల వీర




హనుమాన్ ఆలయంలో మహమ్మద్ నగర్ ,రాజీపేట గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకాగా నిర్వహించారు రాముల వారి కళ్యాణానికి విచ్చేసిన ప్రముఖులను అతిధులను కళ్యాణ నిర్వహకులు ఘన స్వాగతం పలికి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల స్వామి వారి కృప కటక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు.కౌడిపల్లి భజన మండలి ఆధ్వర్యంలో ఆలయంలో భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ వార్డు సభ్యులు లక్ష్మీ శరత్, దేవేందర్, ప్రశాంత్ ,మురళి నాయక్, బొంతమ్మ సంగప్ప ,మక్బుల్,మాధవి మహేష్, డా,,పురుషోత్తం, ఆర్యవైశ్య సంఘం నాయకులు ,కౌడ శ్రీనివాస్ గుప్తా, ఉడుత రాజు గుప్తా, మటూరి శాకయ్య, బుజరం పెట్ మల్లేష్, నాండ్ల వెంకటేష్ గుప్తా,, రమేష్ గౌడ్ ,కుర్మ లక్ష్మణ్ , కిషోర్ గౌడ్,బచ్చలి నాగరాజు, సుధాకర్ ,డా, దుర్గేష్ ,శ్రీకాంత్,దర్జీ చంద్రం, రమేష్ ,దుర్గా గౌడ్, లక్ష్మణ్,సత్యనారాయణ గౌడ్, శేషగిరిరావు, అశోక్ ,గుండయ్య, శ్రీనివాస్ యాదవ్ ,తిరుమలేష్, యాదవ్, ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, ,సంజీవ్ ,నరేందర్ ,డా,,రవి, రాజా శేఖర్ , సర్పంచ్ ఎల్లం తిరుపతి రెడ్డి ,యశోద బాలకృష్ణ, ధనలక్ష్మి శేఖర్, మాజీ సర్పంచులు కాంతారావు శ్యాంసుందర్, ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రముఖులుగ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం రాముల వారి కళ్యాణం

**ప్రజా జ్యోతి రేగోడు (మార్చి 27):**

మక్త వెంకటాపూర్ గ్రామ పెద్దలు మరియు యువకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీరామనామ స్మరణలతో శ్రీ రామనవమి వేడుకలు జరుపుకున్నారు.సర్పంచ్ నాగమోల్ల సంగమేశ్వర్ ఆధ్వర్యంలో సీతరాములవారి కళ్యాణ మహోత్సవ వేడుకకి అధిక సంఖ్యలో గ్రామంలోని పెద్దలు ఒ యువకులు, మహిళలు కళ్యాణ వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలో ఉదయం తిరువీధులలో శ్రీ రామచంద్ర ప్రభువుల పల్లకి శోభ యాత్ర అనంతరం శోభాయమానంగా కళ్యాణ మహోత్సవం జరుపుకున్నారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు దిగంబర్ రావు పటేల్ టిపిసిసి మెంబర్ కిషన్ , జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి రాజేందర్ పటేల్ , రేగోడు మండల సబ్ ఇన్స్పెక్టర్ పోచయ్య , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగప్ప యువకులు, గ్రామ ప్రజలు , పోలీస్ పటేల్ వా.వీరప్ప. మాల్ పటేల్ పట్లోళ్ల వీరప్ప మరియు గ్రామ



ఉపసర్పంచ్ రమేష్ వార్డ్ మెంబర్లు, రామభక్త భజన భక్తులు పాల్గొన్నారు.

## 40 వ సారి రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాత సంతోష్ రావు

**రక్తదానం చేద్దాం మరొకరికి జీవితానికి వెలుగునిద్దాం**

**సామాజిక సేవలో యువత ముందుకు రావాలి.**

**ప్రజా జ్యోతి రేగోడ్ (మార్చ్ 27)**:మెదక్ జిల్లా రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన శాంరాయినోళ్ళ సంతోష్ రావు 40 వ సారి రక్తదానం చేశారు. నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు,రేగోడ్ మండల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,ఇండియన్ నేషినల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి,అందోల్ నియోజకవర్గం జర్నలిస్ట్ గా సేవలు అందిస్తూ సామాజిక సేవలో భాగంగా నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని 40 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి యువత ఆన్లైన్ బెట్టింగ్, జూదం,డ్రగ్స్, సెల్ ఫోన్స్ వంటి దుర్వ్యసనాలకు బానిసలుగా మారిపోయారని వాటి నుండి విముక్తి పొందాలంటే సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మన ప్రాతంలో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలి అంటే నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ కు సంప్రదిస్తే వారికీ మావంతు సహాయం అందజేస్తున్నమని తెలిపారు.ఆరోగ్యకరమైన యువకుడు ప్రతి మూడు నెలకు ఒకసారి, మహిళలు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు.



## మెదక్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం

**భక్తుల జయజయధ్వానాల మధ్య ఘన వేడుకలు**

**పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 27 :**

మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు, వేదపండితుల మంత్రోచ్ఛార ణల నడుమ వైభవంగా జరిగింది. ఆలయ పూజారి ఆధ్వర్యంలో వేదపండితులు అభిజిత్ లగ్నంలో సంప్రదా యబద్ధంగా కళ్యాణ తంతును నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఉదయం 11:00 గంటలకు సీతారాములను పల్లకీలో తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ తంతును భక్తులు ఆనందభరితంగా తిలకించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయన గుణగణాలను అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రభుత్వం పేద ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్లు మాయ గంగామణి మల్లేశం,కొట్టాల. లలితమ్మ విశ్వం,పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ మల్లేశం,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీ.ఎం.ఆర్ ఎఫ్. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**కల్హే ర్. 27.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. లోని మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ మహా రెడ్డి భూపాల్ రెడ్డి స్వగృహంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అధికారులకు చెక్కులను అందజేయడం జరిగింది.నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడుతున్నదని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన సట్టి పాపిరెడ్డి రూ.45 వేలు, దేవునిపల్లికి చెందిన చింతకాయల రమేష్ రూ.12,000, అల్లికాన్ పల్లికి చెందిన రమావత్ శ్రీనివాస్కు రూ.9000 మంజూరైన చెక్కులను



అందించారు. ఇందులో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి. మాజీ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్ . మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి. లక్ష్మణ్ నాయక్ తదితరులు చెక్కుల పంపి కార్యక్రమంలో ఉన్నారు.

# గూడూరులో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 27:**
శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో,పుష్పాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా మెరవగా,ప్రత్యేకంగా సిద్ధం చేసిన కళ్యాణ మండపంలో అభిజిత్ లగ్నంలో వేడుకలు జరిగాయి.వేద పండితులు శాస్తుల రఘు పంతులు ఆధ్వర్యంలో,మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ దివ్య కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది.ఈ మహోత్సవంలో అనేక మంది భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.భక్తుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ పాలకవర్గం, సర్పంచ్,కళ్యాణ కమిటీ సభ్యులు కలిసి చలువ పందిరి,మంచినీటి సదుపాయం,తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేశారు. సీతారాముల కళ్యాణం మహోత్సవానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,అంతకుముందే గూడూరు గురు పీఠం నుండి గురుపీఠం ఫౌండర్,చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బ్యాగర్ నర్సయ్య,మాజీ సర్పంచ్ స్వరాజ లక్ష్మి శ్రీనివాస్



గౌడ్,సర్పంచ్ సూర్యం గౌడ్,రాజ్యం బిక్షపతి, కుటుంబ సభ్యుల తో కలిసి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఉత్సవ విగ్రహాలను గురుపీఠం నుండి ఊరేగింపుగా తీసుకువచ్చారు,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకలతో గూడూరు గ్రామం మొత్తం భక్తి పరవశంతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది

# అంతా రామమయం - చాకరి మెట్ల ఆంజనేయస్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం






**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 27:**
శివ్వంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల చాకలి మెట్ల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో,రంగురంగుల పుష్పాలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో అభిజిత్ లగ్నంలో కళ్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని వేద పండితులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల దివ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది.ఈ సందర్భంగా చిన్న గొట్టిముక్కుల గ్రామనివాసులు కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించి భక్తుల



ప్రశంసలు అందుకున్నారు. సుమారు 2500 మంది భక్తులు పాల్గొన్న ఈ మహోత్సవానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం,కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు,ఈవో సార శ్రీనివాస్, రామకృష్ణ,ఆలయ సిబ్బంది తో కలిసి విస్తృత ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం చలువ పందిరి, మంచినీటి సదుపాయం,తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేశారు,అలాగే కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు,అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా దేవస్థానం అంతా భక్తి వాతావరణంతో నిండిపోయి “అంతా రామమయం” అనే భావనను ప్రతిబింబించింది.

# రామాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 27 :**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కుని శుక్రవారం మెదక్ పట్టణంలోని శ్రీ రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ కి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీరాముడిని దర్శించుకుని జిల్లా ప్రజలు సుఖశాంతుల తో జీవించాలని, జిల్లాలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో ఐక్యత, శాంతి వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు.పూజల అనంతరం అర్చకులు ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం - సీతారాముల కళ్యాణం

## భక్తి తరంగంలో తేలిపోయిన విఠలేశ్వర ఆలయం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 27:**
వెల్దుర్తి పట్టణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయం వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కళ్యాణం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది.ఉదయం నుంచే కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గణపతి పూజ,పుణ్యాహ వచనం,సీతారాముల కళ్యాణం, మంగళహారతి, మంత్రపుష్పం.ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తజనం... ఆలయాన్ని కిక్కిరిసేలా చేశారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సాయంత్రం జరిగిన కార్యక్రమాలు మరింత ఆకట్టుకున్నాయి.శోభాయాత్ర, బోనాలు,రథ మహోత్సవం ఊరేగింపు గ్రామం మొత్తం భక్తి శ్రద్ధలతో మార్మోగింది.ఈ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన ఆలయ కమిటీకి భక్తులు అభినందనలు తెలిపారు.



# “ఫోన్” పే చర్చ...

- బడ్జెట్ సమావేశంలో రచ్చ...
- చైర్ పర్సన్ టార్గెట్ గా కౌన్సిలర్ల నిలదీత
- కాంగ్రెస్ పాలకవర్గంలో బయటపడ్డ లుకలుకలు
- వయోభారం తన సమస్య అన్న చైర్పర్సన్

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట బల్దియాలో బడ్జెట్ సమావేశం మొత్తం సెల్ ఫోన్ చుట్టూ జరగడం సదాశివపేట రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన కౌన్సిలర్ సొంత పార్టీ చైర్పర్సన్ సెల్ ఫోన్ వాడకపోవడాన్ని ప్రశ్నించడం ఆసక్తికర పరిణామం. ఈనెల 26వ తేదీ గురువారం సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మహిళా కౌన్సిలర్ మాట్లాడుతూ...గౌరవ చైర్పర్సన్ గారూ మీ వద్ద అసలు సెల్ ఫోన్ ఉందా ఉంటే దాని నెంబర్ చెప్పండి అంటూ సభలో అడగడం అందరిని ఆశ్చర్యచకితులను చేసింది. గౌరవ చైర్ పర్సన్ దగ్గర సెల్ ఫోన్ లేదంటే కమిషనర్ గారూ మీరైనా ఏదో ఒక ప్రొవిజన్లో చైర్పర్సన్ కు కొత్త సెల్ ఫోన్ కొనుగోలు చేసి ఇప్పిస్తే కౌన్సిలర్ల మంతా ఆ సెల్ ఫోన్ కొనుగోలుకు అయ్యే ఖర్చును ఆమోదిస్తామని ఆ మహిళా కౌన్సిలర్ పేర్కొన్నది కౌన్సిలర్ వ్యాఖ్యలతో సమావేశంలో అలజడి చెలరేగింది. ఈ విషయంలో స్పందించిన చైర్పర్సన్ అంజమ్మ మాట్లాడుతూ తనకు వయోభారమని ప్రతిరోజు వందల ఫోన్ కాల్స్ వస్తే మాట్లాడడం తనకు ఇష్టం లేదని సెల్ఫోన్ ప్రభావం ఆరోగ్యం పై ఉంటుందని చైర్పర్సన్ వివరణ ఇచ్చారు. ఈ వివరణతో సంతృప్తి చెందని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ మహిళ కౌన్సిలర్ పైకి లేచి ప్రజాసేవ చేసే ఆలోచన ఉన్నప్పుడు పెద్ద పదవి లో కూర్చున్నప్పుడు ప్రజలకు, కౌన్సిలర్లకు, అధికారులకు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందని అలా జవాబుదారిగా ఉండాలంటే సెల్ ఫోన్ తప్పనిసరి పరిస్థితుల్లో వాడాల్సి వస్తుందని ఆమె గుర్తు చేశారు. పదవిపై ఇష్టంతో ఉన్నత స్థానంలో కూర్చుని పదవి కావాలి... ఆరోగ్యం కావాలి... అంటే ప్రజలు గాలికి పోవాలా... అంటూ బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్ ప్రశ్నించడం సభలో అందరిని ముక్కున వేలేసుకునేలా చేసింది. సెల్ ఫోన్ ప్రశ్నను లేవనెత్తిన కౌన్సిలర్ తో పాటు స్వపక్ష, ప్రతిపక్ష మహిళా కౌన్సిలర్ల ను ఎలాగైనా కట్టడి చేయాలనే ఉద్దేశంతో మరో మారు స్పందించిన చైర్పర్సన్ అంజమ్మ తన భర్త సెల్ ఫోన్ కు మీరంతా ఫోన్ చేయవచ్చని...మీకేమైనా సమస్యలు ఉంటే తన భర్తకు ఫోన్ చేసి తెలపాలని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ఈ జవాబుతో మహిళా కౌన్సిలర్లు అసంతృప్తితో లేచి మీ భర్త చైర్మన్ కాదు కదా.!!! మహిళా కౌన్సిలర్లు అయిన మేమెందుకు మగవారికి ఫోన్ కాల్ చేస్తాం? అది ఎలా సబబు అవుతుంది అని అడగడంతో చైర్పర్సన్ అంజమ్మ తిరుగు సమాధానం ఇవ్వలేక నీళ్లు నమలడం విశేషం.




**నేను రోజు ఛాంబర్ లో ఉంటా ...**
సమావేశంలో చైర్పర్సన్ అంజమ్మ కౌన్సిలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ప్రతిరోజు నా ఛాంబర్ లో అందుబాటులో ఉంటానని మహిళా కౌన్సిలర్లు వచ్చి నాతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలపవచ్చని చెప్పడంతో అందుకు కూడా సమ్మతించని మహిళా కౌన్సిలర్లు కొందరు మీరు ఆరోగ్యం, వయోభారం అంటున్నారు. మా వయసు చిన్నది, సంసార బాధ్యతలు ఉంటాయి వాటిని తీర్చుకొని ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయంలో మీరు కూర్చొని ఉన్న ఛాంబర్ వద్దకు రావాలి అంటే సమయం కుదరదు కదా అని స్పష్టం చేశారు. మీరు సెల్ ఫోన్ వాడితే వార్డు సమస్యలు, మహిళల ఇబ్బందులను తెలిపే అవకాశం ఉంటుందని మహిళా కౌన్సిలర్లు పేర్కొన్నారు.

**బహిర్గతమైన అసంతృప్తి!** ఈ సెల్ ఫోన్ వివాదం కారణంగా కౌన్సిలర్లు తమ అసంతృప్తిని బహిర్గతం చేయడం విశేషం. చైర్ పర్సన్ పదవి కోసం కౌన్సిలర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం తోనే సొంత పార్టీ కౌన్సిలర్లలో అసంతృప్తి చెలరేగి రాజకీయాన్ని సెల్ఫోన్ చుట్టూ తిప్పారని పలువురు భావిస్తున్నారు. వయోభారం, సెల్ఫోన్ లేకపోవడం, సేవాలోపం అంశాలను సొంత పార్టీ కౌన్సిలర్లు ఎత్తిచూపడం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు సదాశివపేట బల్దియాలో బడ్జెట్ సమావేశం సాక్షిగా చోటు చేసుకున్న సెల్ఫోన్ నిలదీతలను రాబోయే రోజుల్లో పాలకవర్గం మనుగడను ప్రశ్నార్థకం చేస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కొద్ది రోజుల క్రితం ఏకపక్ష నిర్ణయాలు.!** ఇటీవల బల్దియాలో సాధారణ నిధుల కేటాయింపుల్లో ఒకరు అన్ని తానై ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పాలకవర్గంలో మరో కీలక ప్రజాప్రతినిధి అసంతృప్తి వ్యక్తం చేయడం, అధికారులను కూడా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించడం పాలకవర్గంలో అంతర్గత విభేదాలను చెప్పకనే చెప్పినట్టుగా... పార్టీలో లుకలుకలను బహిర్గతం చేశాయని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్లు చెవులు కొరుక్కుంటున్నారు.



# కనుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 27:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం ఆధ్యాత్మిక వేడుకలతో మార్మోగింది. రామాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శివాలయం నుంచి సీతామహాలక్ష్మిని ఘన ఊరేగింపుగా తీసుకువచ్చి, రామాలయం వద్ద శ్రీరాముడితో ఎదురుకోలు చేసి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో పురోహితులు శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. భక్తులతో కిక్కిరిసిన ప్రాంగణం... భారీ టెంట్లు, అద్భుత ఏర్పాట్లు... వేలాదిగా భక్తులు హాజరై కళ్యాణాన్ని తనివితీరా వీక్షించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా, పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఈ మహోత్సవానికి మున్సిపల్ చైర్పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డిఎస్పీ నరేందర్ గౌడ్, వంటేరు ప్రతాపరెడ్డి, సమత కాశిరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు భారీగా పాల్గొన్నారు.





# ధర్మానికి ప్రతిరూపం శ్రీరాముడు

- సిద్ధేశ్వరానందగిరి మహారాజ్
- ముగిసిన రామనవమి వేడుకలు

**జహీరాబాద్, మార్చి 27(ప్రజా జ్యోతి న్యూస్):** శ్రీరాముడు ధర్మానికి ప్రతిరూపమని, తండ్రికి విధేయత, భార్యకు పిల్లలకు అన్నదమ్ములకు ప్రజలందరికీ న్యాయం అందించిన ఆదర్శ పురుషుడు శ్రీరామచంద్ర ప్రభువు అని మహా మండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా సంగారెడ్డి ఝరాసంగం పరిధిలోని బర్దిపూర్, కుప్పా నగర్, ఏడాకుల పల్లి తదితర ప్రాంతాల్లో నిర్వహించిన రామనవమి వేడుకల్లో ఆయన పాల్గొని భక్తులకు ప్రవచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ప్రవచ నామృతాన్ని అందించారు. రాజ్య పాలన లోనూ, వనవాసంలోనూ, యుద్ధాల్లోనూ సత్యం, ధర్మం, న్యాయం మార్గాన్నే అనుస రించినవాడే శ్రీరాముడు అని తెలిపారు. రామనామ స్మరణతో మనసుకు ప్రశాంతత కలుగుతుందని, ధర్మ మార్గంలో నడిచే శక్తి లభిస్తుందని అన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవ వేడుక లకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.



# పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

- వసంత కుమారి సంయుక్త సంచాలకులు





**జహీరాబాద్ మార్చ్ 27(ప్రజా జ్యోతి న్యూస్):** సకాలంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకురాలు వసంత కుమారి అన్నారు. జహీరాబాద్ పట్టణ పరిధిలోని పశువుల ప్రాంతీయ ఆసుపత్రిలో జరిగిన జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పశువుల యజమానులకు (రైతులకు) పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పశు వులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితముగా టీకాలు వేయు కార్యక్రమమును జిల్లాలోని పశువుల యజమానులందరూ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామంలోను నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు ఉచిత టీకాలను వేయడం జరుగుతుందని అన్నారు. పశువుల యజ మానులు ఆవు జాతి మరియు గేదె జాతి పశువులకు ఉచిత టీకాలను వేయించి గాలికుంటు వ్యాధి రాకుండా తమ పశువు లను కాపాడుకోవాలని సూచించారు. పశువు లకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వారా వాటిని ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు. సకాలంలో టీకాలు వేయించడం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా, రైతులకు ఆర్థిక నష్టం కలగకుండా ఉంటుంది. గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వ్యాధి. దీని నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలని అన్నారు. అనంతరం ప్రాంతీయ సహాయ సంచాలకులు ప్రభాకర్ లతో కలిసి రైతులకు పశుగ్రాస గడ్డి విత్తనాలు,పశువుల ఎదుగుదల నిమిత్తం మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు ఆదిత్య వర్మ, పశు వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి, ముస్తాబాజ్, సునీల్ దత్, గణేష్, పాండ్యన్, అజింక్య, పశు వైద్య సహాయకులు, శివకుమార్ స్వామి, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

# రక్తదాతల సేవ భావన ప్రశంసనీయం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**


**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 27:**
సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన రక్తదాతల సేవ భావన ఎంతో ప్రశంసనీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రక్త నిల్వల కొరత ఏర్పడిన నేపథ్యంలో శుక్రవారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్తదానం మహాదానం అని, ఒక దానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో



మొత్తం 52 మంది రక్తదాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర సెట్, రాజ్ కుమార్, చంద్రశేఖర్ ఆచార్య, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ' శ్రీ సీత రామచంద్రమూర్తి కళ్యాణ రాముడు అందరివాడు
# లోక కళ్యాణం కొరకు అవతరించిన పురుషోత్త రాముడు





**కల్హే ర్..27.మార్చి (ప్రజా జ్యోతి.):**
శ్రీరామ జగదభి రామ కళ్యాణ రామ సీతా లక్ష్మణ రామ అయోధ్య రామ శ్రీరామ ఆంజనేయ పట్టాభిరామ జగనికి ఆదర్శమూర్తి వై పురుషోత్తరామ గా వెలసిన శ్రీరామచంద్రమూర్తి సకల ప్రపంచానికి ఆశీర్వాదం ఇచ్చే భద్రాది రామ. రామ అనే పదం దశరథ సుతుడైన శ్రీరాముని పేరును సూచించే నామవాచకం మాత్రమే కాదు.. ధర్మాత్ములు, గుణవంతులు, అయిన వ్యక్తుల పట్ల విశేషణంగా, ఉపమానంగా కూడా వాడే అద్భుతమైన పతల్లి దండ్రుల పట్ల భక్తి గౌరవాలు కలవారిని, సోదరుల పట్ల వాత్సల్యం ఉన్నవారిని, సహధర్మచారిణిపై విశేష ప్రేమానురాగాలు కలవారిని, ధర్మం తప్పని వారిని, ఎంత కష్టమైనా సరే, ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వారిని, దుర్మార్గులను శిక్షించే వారిని, ప్రజారక్షకులైన పరిపాలకులను అపర శ్రీరామచంద్రులుగా కీర్తించడం మన దేశంలో అనాదిగా జరుగుతున్నదే. '**రాము'డంటే**రంజింపచేయువాడని అర్థం. అందరి మనసులనూ ఆనందింపచేయగలిగిన వారందరూ శ్రీరాములే. వాల్మీకి మహర్షి మాటలలో చెప్పాలంటే 'రామో విగ్రహవాన్ ధర్మః అంటే 'ధర్మానికి మూర్తీభవించిన రూపమే శ్రీ రాముడు. ఆయన ధర్మం, సత్యం, పితృవాక్య పరిపాలన, సంపూర్ణ మానవత్వం, ఏకపత్నీ వ్రతం, ధర్మబద్ధమైన పరి పాలనకు మారు పేరు. సోదర ప్రేమ, మిత్రధర్మం, సమత్వ బుద్ధి ఆయన స హజ స్వభావాలు. శ్రీరాముడు విశ్వజనీనమైన కొన్ని ధర్మాలను తాను ఆచరించి, లోకానికి ఆదర్శంగా నిలిచాడు. లక్ష్య సాధన కోసం ఎంత సుదీర్ఘ కాలమైనా ప్రయత్నిస్తూనే ఉండాలనీ, ఆ దశలో ఎన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురైనా అనుకొ న్న లక్ష్యం సాధించేదాకా పట్టు సడలింపరాదనీ, తన సీతాన్వేషణ ద్వారా చాటిన వ్యక్తిత్వ వికాస నిపుణుడాయన. లక్ష్యసాధన కోసం ఉడుతలు, వానరుల వంటి వారు అందించే చేయూతను కూడా సహృదయంతో స్వీకరించి ముందుకు సాగాలన్నది ఆయన సందేశం. తానెంతటి గొప్ప పరాక్రమ శాలియైనా, ఏనాడూ అహంకారాన్ని దరిచేరనీయక వినయశీలిగా ప్రవర్తించిన మహోన్నతుడాయన. శత్రువులలోని మంచి గుణాలను సైతం ప్రశంసించే తత్వమాయనది. ఎప్పటికప్పుడు తన భావోద్వేగాలను నియంత్రించుకొంటూ, తన సోదరులనూ ప్రశాంతంగా ఉండమని బోధించిన మహామనీషి శ్రీరాముడు. లోకంలో ప్రతి యువతీ తనకు శ్రీరామునిలాంటి భర్త లభించాలని కోరుకొనేంత ఆదర్శ వంతుడైన భర్త ఆయన. ఇంక రాజా రాముని గొప్పదనాన్ని ఎంత వర్ణించినా చాలదు. అసలుసిసలైన ప్రజా పాలకుడంటే శ్రీరాముడే. వ్యక్తిగత విషయాలకు, సమష్టి విషయాలకు సంఘర్షణ ఏర్పడితే, వ్యక్తిగత అంశాలకంటే సమష్టి విషయాలకే ప్రాధాన్యతనివ్వాలనేది ఆయన ఆచరించిన రాజధర్మం. రాజ్య శ్రేయస్సు కోసం ఎంతటి త్యాగానికైనా వెనుదీయని రాజు శ్రీరాముడు. ప్రజలందరికీ సమన్యాయాన్ని, సమాన గౌరవాన్నీ అందించడమే రాజుగా తన కర్తవ్యమని భావించాడు. నీతి, నిజాయితీ, ధర్మం కలగలసిన పాలనలోనే ప్రజలకు నిజమైన న్యాయం అందుతుందని ఆశించాడు. అందుకే ఆయన పాలనలో నెలకు మూడు వానలు కురిసేవి. ప్రజలు సుఖ సంతోషాలతో, ఎలాంటి భయాలూ లేకుండా హాయిగా.. నిశ్చింతగా జీవించేవారు. ఆ సుభిక్షమైన రామరాజ్యాన్ని తిరిగి స్థాపించాలని ఎందరో నాయకులు కలలు కన్నారు. రామరాజ్యంలో ప్రజల యోగక్షేమాలకు, వారి రక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వబడింది. కార్యదక్షులైన, తెలివితేటలు కల్గిన, నిష్కపటులైన మంత్రులు పరిపాలనలో రాజుకు సలహాలనిచ్చేవారు. ప్రజల ఆదాయంలో ఆరవ భాగం (బలిషడ్భాగం) మాత్రమే పన్నుగా రాజారాముడు స్వీకరించేవాడు. అదికూడా ప్రజలకు భారం కాకుండా చూసుకొనేవాడు. సైన్యాన్ని, గూఢచారి వ్యవస్థను బలంగా ఉంచుకొనేవాడు. దేశకాల పాత్రోచితమైన న్యాయం ప్రజలకు అందించబడేది. కనుకనే ఆయన చరిత్ర 'యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చ మహీతలే/ తావత్ రామాయణ కథా లోకేషు ప్రచరిష్యతి' అని వాల్మీకి చెప్పినట్లుగా ఈ భూమిపై ఎంతకాలం పర్వతాలు, నదులు నిలిచి ఉంటాయో అంతకాలం అంటే ఈ సృష్టి ఉన్నంతకాలం రామకథ ప్రజల హృదయాలలో నిలిచి ఉంటుంది. వ్యక్తి సౌఖ్యం కంటే ఎంతో గొప్పదైన ధర్మ సంస్థాపన కోసం జీవించాలని బోధించిన, లోక క్షేమం కోసం సాగే ధర్మకర్మ వ్యవస్థను కాపాడిన ధర్మ విగ్రహుడు శ్రీరామచంద్రుడు. అందరికీ రక్షగా నిలవాలని . భారతదేశానికి ప్రపంచానికి సకల సంతోషాలు ఆయురారోగ్యాలు కరువు కాటకాలు. సకల జనులకు శ్రీరామచంద్రుని యొక్క ఆశీర్వాదంలో కలిగించాలని ఆ రామచంద్రునికి ప్రపంచానికి శాంతి సౌభాగ్యం కలిగించాలని ఆ శ్రీరామచంద్రుని యొక్క ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుచున్నాము.

# శ్రీ సీతారామ కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహణ

**రామచంద్రుని పుట్టుపూర్వతాలపై కథ రూపంలో వివరణ**



**కల్హే ర్. 27.మార్చి. శిప్రజా జ్యోతిః**
సుప్రసిద్ధి ప్రసిద్ధ శ్రీరామచంద్రమూర్తి దేవాలయంలో కల్యాణ రాముని యొక్క కళ్యాణాన్ని మరియు అతని యొక్క బాల్యం యొక్క వివరణ స్థానిక పూజారి వివరాత్మకత రూపంలో భక్తులకు విన్నవించారు ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక నవ యువకుడు సర్పంచ్ కోడి గంగారాం. మరియు ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ స్థానిక భక్తులు మరియు యువకుల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదంలో అందిస్తూ భక్తుని యొక్క సన్నిధానంలో భక్తి పారవశ్యంతో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు అందిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.
రామాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీరాముడి జనన ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జనన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు నిర్వాహకులు మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం చేపట్టారు. , మాజీ సర్పంచ్ పెరుమూల లచ్చవ్వ . స్థానిక సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు మహిళా భక్తులు యువకులు భజన భక్త బృందం గ్రామస్థులు అధిక సంఖ్యలో సీతారామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం అందరికిక్షమక్షంలో జరిగింది.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**అల్లాదుర్గం మార్చి 27 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల



వ్యాప్తంగా ఆయా గ్రామంలో శుక్రవారం పలు దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. మండల పరిధిలోని గడి పెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగానిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంతో అన్ని గ్రామాలు ఆధ్యాత్మిక వాతావరణం సంచరించుకున్నాయి. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పురోహితులు ప్రవీణ్ శర్మ , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, తో పాటు 10 గంటల నుండి సీతారాముల కళ్యాణ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా జరిగింది. వేడుకలకు వందలాదిమంది భక్తులు హాజరై స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులో చేసిన నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ, శోభయాత్ర లో వందలాది మంది భక్తులు పాల్గొని, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.

# పర్మిషన్ లేకుండా అడ్మిషన్స్ తీసుకుంటున్న వుడ్ రాక్ వరల్డ్ స్కూల్

- యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలి
- సిబిఎస్సి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యం
- వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు టి రాజేష్, కె సతీష్



**జహీరాబాద్, మార్చి 27(ప్రజా జ్యోతి న్యూస్):** డివిజన్ కేంద్రంలో వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ పేరుతో పిల్లల తల్లిదండ్రుల వద్ద విచ్చల విడిగ ఫీజులు వసూలు చేస్తూ మోసం చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి రాజేష్, కె సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ కేంద్రంలో వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యం సిబిఎస్సి ఇంటర్నేషనల్ స్కూల్ పర్మిషన్ లేకుండా అడ్మిషన్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద విచ్చల విడిగ ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లేని విధంగా జహీరాబాద్ డివిజన్ కేంద్రంలో వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ లో ఒక్క నర్సరీ ఫీజు 85000 వేల రూపాయలు అంతే కాకుండా అడ్మిషన్ ఫీజు, బుక్, యూనిఫాం, బస్, స్పోర్ట్స్ ఫీజులు కలుపుకొని ఒక్కొక్క విద్యార్థి తల్లిదండ్రుల వద్ద(1,50000) లక్ష యాభై వేల రూపాయలు విద్యార్థుల తల్లి దండ్రుల వద్ద దోచుకుంటున్న జిల్లా విద్యాధి కారులు,డివిజన్, మండల విద్యాధి కారులు మాత్రం మాకేమి తెలియ దన్నట్టు వ్యవహరిస్తున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల తల్లిదండ్రులు మోసపో కుండా పెర్మిషన్ లేకుండా అడ్మిషన్స్ తీసు కుంటున్న వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజ మాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రిషి, నాయకులు వంశీ, కృష్ణ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తీర్చేందుకు బోర్ వేయించిన సర్పంచ్ సునీతమ్మ

### -గ్రామంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు -హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**అందోలు, మార్చి27, (ప్రజాజ్యోతి):** వేసవి ఎండలు తీవ్రమవుతుండడంతో గ్రామంలోని ఒకటవ వార్డులో మంచి నీటి ఎద్దడి నెలకొంది. సమస్యను వార్డు ప్రజలు సర్పంచ్ సునీతమ్మకు తెలుపగా వెంటనే స్పందించి, వార్డులో బోర్ వెల్ వేయించారు. శుక్రవారం ఉదయం బోర్ బండిని రప్పించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరివెంకట్ రెడ్డి, మహిపాల్ లతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోర్ వెల్ ప్రారంభించారు. బోర్ వెల్ ప్రారంభించిన 60 ఫీట్లకే భారీ నీటి ఊట రావడంతో వార్డు ప్రజలు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు శేరి వెంకటరెడ్డి, సర్పంచ్ సునీతమ్మ మహిపాల్ లు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాము ఓ ప్రణాళికా బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతున్న పేర్కొన్నారు. కాగా ఇటీవల గ్రామంలో 30లక్షల వ్యయంతో అంగన్వాడీ భవనం, మహిళా సమాఖ్య సమావేశ భవనం, సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒకటవ వార్డులో సమస్యను వార్డు సభ్యులు మా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే శ్రీరామ నవమి సందర్భంగా పరిష్కారం దిశగా తాము చేసిన ప్రయత్నం ఆ రామచంద్ర ప్రభువుల అనుగ్రహంతో బోర్ వెల్ లో నీరు పుష్కలంగా పడిందని వార్డు ప్రజల నీటి అవసరాలకు ఢోకా ఉండదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, ఉపసర్పంచ్ పెంటయ్య,శేరి వెంకటరెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, వీరన్న, బాలయ్య, యాదన్న, మాణయ్య, దత్తు, ఏసు, బాల్ రాజ్, ఈశ్వర్, దుర్గయ్య, మోహన్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జోగిపేటలో చలివేంద్రం ఏర్పాటు

### -సేవా సమితి సభ్యుల కృషిని అభినందించిన సంగారెడ్డి డిపో మేనేజర్



**అందోలు, మార్చి27, (ప్రజాజ్యోతి) :** భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో జోగిపేట ప్రయాణ ప్రాంగణంలో శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ హాజరై చలివేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యసాయి సేవాసమితి సేవలను కొనియాడుతూ సేవాసమితి సభ్యుల కృషిని అభినందించారు. అనంతరం సేవా సభ్యులు మాట్లాడుతూ.. సత్య సాయి బాబా అనుగ్రహ ఆశీస్సులతో వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం జోగిపేట బస్టాండ్ లో చలివేంద్రమును ప్రారంభించినట్లు జోగిపేట సత్య సాయి సేవాసమితి సభ్యులు తెలిపారు. సేవే పరమావధిగా గత కొన్ని సంవత్సరాలుగా జోగిపేట ప్రాంతంలో ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా సత్యసాయి దివ్య అనుగ్రహంతో మంచినీటి పంపిణీ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణీకులు కుండలో ఉంచి అందజేస్తున్న చల్లటి మంచినీటిని సేవించి వేసవి దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవాసమితి సభ్యులు డిపో మేనేజర్ ను షాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కన్వీనర్, సేవాదళ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# 40వ సారి రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాత సంతోష్ రావు



**నారాయణఖేడ్,ప్రజాజ్యోతి మార్చి 27:** రక్తదానం చేద్దాం మరొకరికి జీవితానికి వెలుగునిద్దామనే నినాదంతో మెదక్ జిల్లా రేగోడ్ మండలం టి.లింగంపల్లి గ్రామానికి చెందిన శాంరాయినోళ్ల సంతోష్ రావు 40వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. నారాయణఖేడ్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖేడ్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఆయన ఈ సాహసోపేత సేవను కొనసాగించారు. సంతోష్ రావు నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యుడిగా, రేగోడ్ మండల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అందోల్ నియోజకవర్గ జర్నలిస్టుగా సేవలు అందిస్తున్నారు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఆయన రక్తదానం ద్వారా అనేకమందికి ప్రాణదాతగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ.. నేటి యువత ఆన్లైన్ బెట్టింగ్, జూదం, డ్రగ్స్, మొబైల్ ఫోన్‌ల వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతమైన యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి, మహిళలు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు.

# ఘనంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 27:** దేశ సంస్కృతి, సాంప్రదాయాలను విద్య ద్వారానే భావితరాలకు అందించాలనే లక్ష్యంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భవించిందని ముఖ్య వక్త చంద్రశేఖర్ ఆచార్య పేర్కొన్నారు. విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల అభివృద్ధి కోసం రూ.11 వేలు సేవా నిధిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అర్థం చంద్రశేఖర్, సహ కార్యదర్శి శివరాజ్, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు మరియు విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# కళ్యాణోత్సవంలో రామ తీర్థం వితరణ

**మెదక్ ( ప్రజాజ్యోతి ) మార్చి 27 :** శ్రీ రామ నవమి పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం రాములోరి కళ్యాణోత్సవం జరిగింది. కన్నుల పండువగా జరిగిన సీతారాముల కళ్యాణోత్స వానికి తరలివచ్చిన భక్తులకు బండ నరేష్ రామతీర్థం (బెల్లం పాయసం) వితరణ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల దాహార్తి తీర్చడానికి బెల్లం పాయసం అందించడం చాలా సంతోషానిచ్చిందని నరేష్ పేర్కొన్నారు. రాములోరి సేవలో తరించడంతో మరువలేని ఆనందాన్నిచ్చిందని నరేష్ పేర్కొన్నారు. సహకరించిన భక్తులు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

